

2లో

## మాజీ సిఎం జగన్ ను కలిసిన అన్నా

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 07 శనివారం సంపుటి : 28 సంచిక : 287

# మృతి చెందిన 24 గంటల్లో నే పరిహారం..!



- ఎక్సలెంట్ లీడర్ ఎరిక్సన్ అంటున్న జనం
- మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల పరిహారం

అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 06) :

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై ఇరువురు కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతి చెందిన 24 గంటల్లోనే వారి కుటుంబ సభ్యులకు పరిహారం అందించడం ఊహలకు అందని విషయం. అయితే ఆ ఊహలను నిజం చేశారు, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు.మండలం లోని పెద్దారవీడు గ్రామానికి చెందిన నాగరాజు (28), రంగారావు (30) లు కొనకనమిట్ల మండలం సిద్ధవరం లో కరెంట్ షాక్ తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని మృతుల కుటుంబాలను ఓదార్చి ప్రభుత్వం తరఫున రావాల్సిన పరిహారం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో మాట్లాడి ఇప్పిస్తానని హామీ ఇచ్చా రు. ఇచ్చిన హామీ ప్రకారంగా ఒక్క రోజులోనే మృతుల కుటుంబాలకి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల పరిహారం, అలాగే రైతు దగ్గర్నుంచి ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇప్పించి మండల ప్రజల మన్ననలు పొందారు. నాయకుడంటే ఇలా ఉండాలని, ఇలాంటి నాయకుడు వలన పార్టీ క్యాడర్ లో మరింత ఉత్సాహం వస్తుందని కార్యకర్తలు అంటున్నారు. ఇవేకాకుండా ఇంకా ప్రభుత్వం 2లో

## దోచుకున్న భూములను

# వెనక్కు ఇచ్చేయాల్సిందే

- అక్రమార్కుల కు ఎమ్మెల్యే కందుల మాస్ వార్నింగ్
- అనారోగ్యం తో ఇబ్బంది పడుతున్న పిల్లవాడికి ఆర్థిక సహాయం





అగ్ని న్యూస్, తర్లుపాడు (డిసెంబర్ 06):
గత ప్రభుత్వ హయాంలో భూకబ్జాలకు పాల్పడిన వారికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఆక్రమించుకున్న భూములను బాధితులకు తిరిగి ఇచ్చేయాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో పేద, బలహీన వర్గాల వారు దౌర్జన్యాలకు, భూ కబ్జాలకు గురై ఆర్థికంగా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని అలాంటి రాష్ట్రాన్ని పునర్నిర్మించడానికి సుదీర్ఘ అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలం లోని బుడ్డపల్లి గ్రామంలో నంద్యాల కాశయ్య అధ్యక్షతన గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏ కుమార్,తహసీల్దార్ యు. విజయ భాస్కర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దగా పడ్డ పేద బలహీన వర్గాల వారి భూ సమస్యలను పరిష్కరించడానికి శ్రీకారం 2లో

## ప్రజా సమస్యల పరిష్కారమే ఎన్డీయే కూటమి లక్ష్యం

- రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 06): ప్రజా సమస్యలను పరిష్కరించడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. భూ వివాదాలతో, సర్వే సమస్యలతో యజమానులు 2లో

## మాజీ సిఎం జగన్ ను కలిసిన అన్నా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 06): తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, గిద్దలూరుమాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు,వారి తనయుడు అన్నా కృష్ణ చైతన్య లు కలిశారు. తాజా రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గ పరిధిలోనిపార్టీ పటిష్టత,తదితర అంశాలపై జగనన్నకు వారు వివరించారు.

## దోచుకున్న భూములను వెనక్కు ఇచ్చేయాల్సిందే

మొదటి పేజి తరువాయి

చుట్టిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా చిదిగి పోయిందని దానిని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. గ్రామాల్లో జీవిస్తున్న పేద బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే బుడ్డపల్లి గ్రామాన్ని అన్ని రకాల మౌలిక సదుపాయాలతో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు రెండు కోట్ల ఆరు లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇదే తరహాలో నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా తన వంతు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో తనపై చూపిన ఆదరాభిమానాన్ని ఎన్నడు మరువలేనన్నారు. ఈ గ్రామంతో సుమారు 50 సంవత్సరాల నుండి విడదీయరాన్ని అనుబంధం ఉందన్నారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ ప్రజలు వారి వారి సమస్యలతో కూడిన అర్జీలను రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే కందుల సమక్షంలో ఆయనకు తెలుపుతూ సంబంధిత అధికారులకు అందజేసి రసీదులు పొందడం జరిగింది. ఈకార్యక్రమంలో తహసిల్దార్ విజయభాస్కర రావు, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, ఈ ఓ ఆర్డి సుకుమార్,పంచాయతి రాజ్ జెఈ అంకమ్మరావు, వీఆర్వో కూనపులి ప్రకాశరావు, వై కాశీ విశ్వేశ్వర రెడ్డి, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు మోర వెంకటరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కుందురుకాశిరెడ్డి,కాళంగి పెద్ద శ్రీనివాసులు,ఈర్ల వెంకటయ్య, గౌతుకట్ల సుబ్బయ్య , రోశప్ప నాయుడు, ఈర్ల కాశయ్య, షేక్ ఖాసీంవలి నరసింహ, గురవయ్య, నంద్యాల కాశయ్య, శ్రీను, మాలకొండయ్య, కొండలు, ఈర్ల వెంకటేశ్వర్లు, ఏబాలకోటయ్య రాజారపుగురవయ్య,పెసలవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన 24 గంటల్లో నే పరిహారం..!

మొదటి పేజి తరువాయి

తరఫున ఎటువంటి ప్రయోజనం కృషి చేస్తానని ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు బాధ్యత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.. విషయం తెలుసుకున్న వెంటనే మాకుఅన్ని విధాలుగా సహకారం చేసిన మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసుల రెడ్డి, మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాసులు రెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు జడ్డా రవి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సహకారం మరువలేమని,మీ వెంటే జీవితాంతం నడుచు కుంటామని బాధిత కుటుంబాలు, ఎరిక్షన్ బాబు కు తెలియజేశారు..


## ప్రజా సమస్యల పరిష్కారమే ఎన్డీయే కూటమి లక్ష్యం

మొదటి పేజి తరువాయి

సతమతం అవుతున్నారని ఆయన అన్నారు. వైసీపీ పాలనలో రీ సర్వేలు, భూ వివాదాలు మరింత పెరిగాయని ఆరోపించారు. వాటి పరిష్కారం కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం గతంలో జరిగిన తప్పిదాలను పరిష్కారం చేసే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి రెవిన్యూ సదస్సులను ప్రారంభించినట్లు చెప్పారు. గిద్దలూరు నియోజకవర్గం లోని రాచర్ల మండలం, ఆకవీడు పంచాయతీలో నిర్వహించిన సదస్సులో ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గోని పంచాయతీలోని ప్రజలు, రైతులు తమ భూ సమస్యలను పరిష్కారం చేయాలని వ్రాత పూర్వకంగా అందచేసిన అర్జీలను పరిశీలించి వాటిని వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజలు పాల్గోన్నారు.

# గిద్దలూరు లో వివాహిత హత్య






అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 06):

గిద్దలూరు పట్టణం లోని 12 వ వార్డు రజక వీధిలో బాడుగ ఇంట్లో ఉన్న సుహాసిని అనే మహిళపై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేసి పారిపోయాడు. స్థానికులు గుర్తించి 108 కి సమాచారం ఇచ్చారు.వాహనం ఆలస్యం కావడంతో మహిళను బైకుపై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్సఅనంతరం మెరుగైన వైద్యం కోసం మార్కాపురం సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతురాలికి భర్త లేడు అని,ఇద్దరు పిల్లలు ఉన్నారని స్థానికులు చెప్పారు.హత్య విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగి హంతకుడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేశారు. సిసి పుటేజీల ఆధారంగా హత్యకు పాల్పడిన వ్యక్తి గా భావిస్తున్న ఫోటో ను సంపాదించారు. హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# జాతి గర్వించదగ్గ మేధావి డాక్టర్ అంబేద్కర్

## - వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన డాక్టర్ రాహుల్



అగ్ని న్యూస్,మార్కాపురం(డిసెంబర్ 06) :

భారత రాజ్యాంగ రచన ద్వారా, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన జాతి గర్వించదగ్గ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, వైద్యాధికారి డాక్టర్ రాహుల్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్, కోర్టు సెంటర్ లో దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యంగా రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ అన్ని వర్గాల కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అంబేద్కర్ మహాశయులు జాతీయ నేతగా గుర్తింపు పొందారు అని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సిరాజ్, జగనన్న దళిత సేన స్టేట్ లీడర్ బూదాల సతీష్, 11వ వార్డు వైకాపా ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మురికి కూపంలా ఆర్టీసీ డిపో ప్రాంగణం



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 06):

ఆర్టీసీ, ప్రభుత్వంలో విలీనం తరువాత జీతాలు తీసుకున్నామా, కాలం గడుపుతున్నామా అన్న రీతిలో ఆర్టీసీ అధికారులు ఉండిపోయారు. గిద్దలూరు ఆర్టీసీ డిపో ప్రాంగణంలో బస్సు దిగి మురుగు లో నడిచి వెళ్లాల్సి వస్తోందని ప్రయాణికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్టీసీ డిపో ప్రాంగణం చుట్టూ మురుగు నీరు నిల్వ ఉండటంతో రాత్రి వేళ ప్లాట్ ఫాం పై బస్సుల కోసం వేచి ఉండు ప్రయాణికులపై దోమల దండు దాడి చేస్తోందని ప్రయాణికులు అంటున్నారు.

## పీడిత ప్రజల ఉద్ధరణకు పాటుపడిన వ్యక్తి అంబేద్కర్

**- డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే కేపీ**



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 06):

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు మార్కాపురం మాజీ ఎమ్మెల్యే , గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కేపీ నాగార్జున రెడ్డి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పీడిత ప్రజల ఉద్ధరణకు పాటుపడిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగ సౌదాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు ప్రజా ప్రతినిధులు వారి వెంట ఉన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు




అగ్ని న్యూస్,మార్కాపురం(డిసెంబర్ 06) :

భారత రాజ్యాంగ పిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపీడీవో శ్రీనివాసులు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక తారతమ్యాలను సరి చేయడం కోసం, అంటరానితనాన్ని రూపుమాపడం కోసం అంబేద్కర్ చేసిన కృషి చాలా గొప్పది అన్నారు. చిన్ననాటి రోజుల్లో అస్పృశ్యతను అనుభవించిన ఆయన, భవిష్యత్తులో అలాంటి ఇబ్బంది మరి ఎవరికి రాకుండా ఉండేందుకు, సామాజిక దూరాన్ని తగ్గించే ప్రయత్నం చేసిన మహర్షి అంబేద్కర్ అని కొనియాడారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## రాజ్యాంగాన్ని బలహీన పరిస్తే మా ప్రాణాలైనా త్యాగం చేస్తాం

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరెడ్డి**



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం( డిసెంబర్6):

ప్రపంచంలో ఏ దేశానికి లేనంత బలమైన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వ్రాశారని రాజ్యాంగం ప్రతి మనిషి యొక్క హక్కులు, బాధ్యతలు. ప్రతి సామాజిక వర్గం సమాజం పట్ల ఏ విధంగా ఉండాలో కులంకషంగా తెలియజేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నరేడ్డి తులసి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వై.పాలెం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...గడిచిన పదేళ్లలో ఈ బలమైన రాజ్యాంగాన్ని బలహీనపరిచే విధంగా కొన్ని దుర్మార్గ శక్తులు బయలుదేరి మనిషి ఆర్థిక మూలాలను రిజర్వేషన్ మూలాలను బలహీన పరుస్తున్నాయని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఆలోచన విధానాన్నికాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని గుర్తుచేశారు.రాజ్యాంగాన్ని బలహీనపరిస్తే మా ప్రాణాలనైన త్యాగం చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి, జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా ఇన్చార్జ్ గౌతు సత్యేంద్ర బాబు, అసంఘటిత కార్మికుల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కే కృష్ణారెడ్డి, సంత నూతలపాడు సమన్వయకర్త పాలపర్తి విజ్జేష్ రాజు,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ ప్రవీణ్ కుమార్, కాసిం,ఖలీల్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నూతన బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్6):

పట్టణంలోని ఆర్టీసీ డిపోలో నూతనంగా 6 బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధి గా పాల్గొని రిబ్బన్ కట్, పచ్చ జెండా ఊపి నూతన బస్సు సర్వీసులను ప్రారంభించారు. నూతన బస్సు సర్వీసులు తిరుపతికీ 2, విజయవాడకు 4 బస్సు సర్వీసులను ప్రారంభించారు.

## ప్రమాదకరంగా మారిన గుంతలు




అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్6):

పట్టణంలోని స్థానిక శ్రీ వేంకటేశ్వస్వామి దేవస్థానం, షరఫ్ బజర్ నందు కేబుల్ కోసం తవ్విన గుంతలను సరిగ్గా పూడ్చక పోవడంతో వర్షపు నీళ్లు నిలబడి ఆ గుంత మరి లోతుగా ఏర్పడింది. అంతే కాక ఆ బజారు లో తిరిగే వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ గుంత వల్ల ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నట్లు స్థానిక దుకాణదారులు వాపోతున్నారు. అలాగే అమ్మవారి శాల సమీపంలో కూడా బోర్ కోసం చేసిన గుంతను పూడ్చకుండా వదిలి వేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## భూ బకాసురుల భరతం పట్టేందుకే రెవిన్యూ గ్రామ సభలు




అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్6):

భూఆక్రమణ, భూబకాసురుల భరతం పట్టేందుకే రెవిన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా శుక్రవారం ప్రారంభమైన రెవెన్యూ సదస్సులలో భాగంగా మండలం లోని పెద్దనాగులవరం గ్రామంలో మండల తహసిల్దార్ చిరంజీవి ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేసారు. ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలనుండి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ లు అర్జీలు స్వీకరించారు.ఈ గ్రామ రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే లాండ్ గ్రాబీయింగ్ యాక్ట్ తీసుకొచ్చిందని,గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూదోపిడీ దారులకు ఇక అరదండా లేనని ప్రజలు నిర్భయంగా రెవిన్యూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు.

## సమ సమాజ దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్6):

సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చేదురి విజయభాస్కర్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పట్టణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ప్రధాన రహదారిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.ఆయన చేసిన చేపట్టిన పోరాటాల ఫలితమే రాజ్యాంగానికి అనుగుణంగా తమ హక్కులను పొందుతున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. దేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రపంచానికే అవసరమైన ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రచించి ప్రజల మనసులలోనిలిచి ఉన్నారన్నారు. దళిత బడుగు బలహీన వర్గాలు ప్రస్తుతం అవలంబిస్తున్న రాజ్యాధికారం ఆయన పెట్టిన రాజ్యాంగ బిక్ష అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల రెడ్డి, సర్పంచ్ రామవత్ అరుణాబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth



# ప్రతి అర్జీని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం




– తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం( డిసెంబర్6): మండలంలోని మురారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో భూ సమస్యలు, రెవిన్యూ పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించుకునే వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను తక్షణమే అధికారులు పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రజల నుండి సమస్యలను అర్జీల రూపంలో తీసుకొని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ బాల కిషోర్ , మండల స్థాయి అధికారులు, టీడీపీ కూటమి నాయకులు చిట్యాల వెంగళ రెడ్డి, మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, ఎం సి హెచ్ మంత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్ ని కలిసిన గిద్దలూరు బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 06):

భారతీయ జనతా పార్టీ విజయవాడ సెంట్రల్ ఆఫీసు లో రాష్ట్ర సంఘటన ఇంఛార్జి మధుకర్ జి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశం లో గిద్దలూరు అసెంబ్లీ సభ్యత్వాలు, పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించడం జరిగింది. భవిష్యత్తు లో పార్టీ అభివృద్ధికి తీసుకోవడానికి మధుకర్ జి పలు సూచనలు చేయడం జరిగింది. అంతే కాకుండా గిద్దలూరు అసెంబ్లీలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారికి తెలియ చేయడం జరిగింది. వారు పార్టీ పరంగా పరిష్కారము తప్పకుండా అధిష్టానానికి తెలియ పరుస్తామని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజ నేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,యువ నాయకులు కె కృష్ణపాల్గొనడం జరిగింది.



# పంచాయతీ కార్యాలయం లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్6):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు నగర పంచాయతీ అవరణలో అంబేద్కర్ చిత్రపటానికి గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, నగర పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

# ఘనంగా టిడిపి నాయకులు జవ్వాజి జన్మదిన వేడుకలు

## - పాల్గొన్న ఎమ్మెల్యే కందుల






అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 06):

మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజులరెడ్డి జన్మదిన వేడుకలు స్వగ్రామమైన మండలంలోని దరిమడుగు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, పారిశ్రామికవేత్త సురా పరమేశ్వర్ రెడ్డి, మొద్దు వెంకట్ రెడ్డి, గుంటక శ్రీనివాస్ రెడ్డి, దూదేకుల మస్తానయ్య, మట్టం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్6):

పట్టణంలో జరిగిన మెడబలిని వారి వివాహ వేడుకలలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపంలో మెడ బలిమి వారి వివాహ వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తాటిపర్తి హాజరయ్యారు.. వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ కాంగ్రెస్ ఇంచార్జి మెడ బలిమి వెంకటేశ్వర్లు, జడ్పీటిసి చేదురి విజయభాస్కర్, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల రెడ్డి, నాయకులు ఏకుల ముసలారెడ్డి, పబ్బిశెట్టి శ్రీను, కోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మెడ బలిమి రాజశేఖర్, రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు





అగ్నిన్యూస్,కొనకనమిట్ల(డిసెంబర్6):

మండలంలోని వెలిగండ్ల గ్రామంలో రెవిన్యూ సదస్సులు ప్రారంభ మయ్యాయి. ఈ సదస్సులకి ముఖ్యఅతిథిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి హాజరయ్యారు.రెవెన్యూ సదస్సు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంబంధించిన అర్జీలు 32 రావటం జరిగింది రెవెన్యూ సదస్సులో కార్యక్రమంలో గ్రామానికి సంబంధించి శ్మశానం ఆక్రమణకు గురి అయిందని ఫిర్యాదు రావడంతో తహసిల్దారు బృందము వెంటనే శ్మశానం సర్వే నెంబర్ కు వెళ్లి బౌండరీస్ ఫిక్స్ చేసి సదరు సమస్యను పరిష్కరించడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలు తహసిల్దార్ స్పందించి సమస్య ను పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. కార్యక్రమం మొదలయ్యే ముందు వెలిగండ్ల గ్రామంలోని ఎస్సీ లోకాల్టీ పరిధిలోని ఇళ్లను పర్యవేక్షించడం జరిగింది. శాసనసభ్యుల దృష్టికి వికలాంగుడు పింఛన్ కావాలని సదరు పింఛను మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరగా శాసనసభ్యులు వెంటనే స్పందించి సదరం కార్యాలయమునకు కాల్ చేసి సదరు వ్యక్తి పని పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కూడా సభాముఖంగా ప్రజల ముందు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆవుల సురేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహదేవరెడ్డి, వీఆర్వో రమేష్, దిలీప్, జానయ్య, భాష మండల సర్వేయర్ రాజశేఖర్, వెలిగండ్ల గ్రామ సర్వేయర్ శ్రీనివాసరెడ్డి, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుల వెంట మండల టిడిపి కన్వీనర్ మోరాబోయిన బాబురావు, గొట్లగట్టు సర్పంచి సుఖదేవ్, గార్లదిన్నె కుందూరు కాశిరెడ్డి, తప్పిడి రామలింగయ్య, తాటి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వెలిగండ్ల గ్రామ పెద్దలు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జడ్పీ బాలుర పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్6):

శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందనీ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ, హెచ్ యం లు తెలిపారు. ఈ సందర్భంగా నూరు వసంతాల విద్యా సుగందాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం నందు ఉదయం 9 గంటల నుండి జరగనున్న ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, విశిష్ట అతిథులుగా మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఇతర ప్రముఖులు హాజరు అవుతున్నారు.

# ఈ నెల 17 న పెన్షనర్ల కు సత్కారం

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 06):

ఈ నెల 17 న పెన్షనర్స్ డే సందర్భంగా స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మార్కాపురం యూనిట్ ఆధ్వర్యంలో పెన్షనర్లకు సత్కారం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు బాల సుబ్బారావు తెలిపారు. 75 సంవత్సరాలు నిండిన లేదా 2009 జనవరి 1 వ తేదీ నుండి డిసెంబర్ 31 మధ్య కాలం లో రిటైర్డ్ అయిన వారు, సర్వీస్ పెన్షనర్ల కుసత్కారం ఉంటుంది అని అన్నారు అర్హులు అయినా పెన్షనర్స్ వారి పేర్లు ను ఈనెల 12 వ తేదీ లోపు యూనిట్ ఆఫీస్ నందు నమోదు చేసుకోవాలని అధ్యక్షులు సుబ్బారావు,కార్యదర్శి జయరావు లు కోరారు. మార్కాపురం యూనిట్ పెన్షనర్స్ సభ్యులు అందరూ 17 వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కోరారు.



# భీమా చెక్ ను అందించిన రీజనల్ మేనేజర్




అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్6)

అర్ధవీడు మండలంలోని పాపినేనిపల్లె గ్రామాని చెందిన చెంచని మహాలక్ష్మమ్మ అక్టోబర్ 10 న గుండెపోటుతో మృతి చెందినది. మృతురాలికి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో  భీమా చేయించుకున్నట్లు బ్యాంకు మేనేజర్ తెలిపారు. మార్కాపురం రీజనల్ మేనేజర్ యం రఘురామ్, మృతురాలి భర్త మోహన్ రావుకు శుక్రవారం బీమా చెక్ ను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీజీబీ బ్యాంకు పరిధిలో తక్కువ ప్రీమియంతో హెల్త్ కేర్ ఇన్స్ రెన్స్, ఛాయిస్ ఇన్సూరెన్స్ సౌకర్యం వున్నదని ప్రతి ఒక్కరు బీమా చేయించు కోవాలన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ సిహెచ్ భద్రీనాద్, ఫిల్డ్ ఆఫీసర్ ఆశీస్, మణికంఠ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక స్కూల్ ఎక్సెలెన్స్ అవార్డు కైవసం చేసుకున్న రాక్వెల్ స్కూల్







(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

పట్టణంలోని ప్రతిష్టాత్మక రాక్వెల్ స్కూల్,ఈ ఏడాది కి ఈటీ టెక్ ఎక్స్ స్కూల్ ఎక్సెలెన్స్ అవార్డు ను కైవసం చేసుకుంది. ఈనెల 5,6 మరియు 7 వ తేదీల్లో హైదరాబాద్ హైటెక్స్ లో బ్రైన్ ఫీడ్ అనే సంస్థ  నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఈ అవార్డును స్వంతం చేసుకున్నారు. అకడమిక్ మానిటరింగ్ తో పాటు వసతుల కల్పన, పాఠశాల ను ప్రభావవంతంగా నిర్వహించడం వంటి మూడు విభాగాల్లో గుర్తింపు పొందినట్లు పాఠశాల డైరెక్టర్ వెన్నా నాగార్జున రెడ్డి తెలిపారు. పాఠశాల నిర్వహణ లో మా కృషి, నిబద్ధత కు ఈ అవార్డు స్పూర్తి ఇచ్చింది అని ఆయన పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,తల్లిదండ్రుల సమిష్టి విజయం గా ఆయన అభివర్ణించారు. కాగా అవార్డు అందుకున్న స్కూల్ యాజమాన్యం ను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)